

*Author Of Highest Number Of Novels In Telugu*

# సూర్యదేవర రామ్ మోహన రావు

# దేవుడు వర్సెస్ మానవుడు

200 సంవత్సరాల తరువాత పుట్టబోయే
మానవుడు ఈ రోజే పుడితే ఏమవుతుంది ?

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి

100 వ నవలకు చేరువవుతున్న మీ అభిమాన రచయిత

The Number One Best Selling Author


# సూర్యదేవర రామ్మోహనరావు


# దేవుడు వర్సెస్ మానవుడు


మధుప్రియ పబ్లికేషన్స్

మాచవరం • విజయవాడ - 520 004

# DEVUDU Vs MANAVUDU

(Serialised in 'Swathi Weekly')

By

**SURYADEVARA RAM MOHANA RAO**

Sri Venkata Anantha Sai Nilayam
Flat No.63, Road No.71
Navanirman Colony, Jubilee Hills
Hyderabad - 500 096
E-mail : suryadevaranovelist@gmail.com
www.suryadevararammohanrao.com
www.suryadevaranovelist.com.

Published by :

**MADHU PRIYA PUBLICATIONS**

Machavaram, Vijayawada - 520 004
Phone : 0866 - 2431969

Edition : **2012**

Price :
**Rs. 130-00**

Cover Design :
**DURGA RAO**

Printers :
**AKSHARAM OFFSET PRINTERS**
Vijayawada - 2

## సూర్యదేవర రామ్‌మోహనరావు
## 1985 నుంచి 2012 వరకు రాసిన నవలలు

| | |
|---|---|
| 1. శతపత్ర | 25. సౌందర్య లహరి |
| 2. రెండోసారి కూడా నిన్నే ప్రేమిస్తా | 26. మనోగతం |
| 3. కాలచక్ర హోమం | 27. వాస్తవం నుంచి వాస్తవంలోకి... |
| 4. కృతయుగ్ | 28. ఆమెది ఒంటరి పోరాటం |
| 5. గాడ్స్ ఓన్ ప్లాన్ | 29. ముక్తేశ్వరి పునరాగమనం |
| 6. వశీకరణ యజ్ఞం | 30. ప్లే |
| 7. మృత్యుంజయుడు | 31. సక్సెస్ |
| 8. త్రికాలయజ్ఞం | 32. డాళింగ్ |
| 9. మాయ | 33. రక్తచందనం |
| 10. మనీ.. మనీ.. మనీ | 34. నా జీవితం నీ కౌగిలిలో... |
| 11. ప్రేమ.. ఆకర్షణ.. మోహం.. | 35. మయసభ |
| 12. అహో! విక్రమార్క | 36. లక్ష్యం |
| 13. క్రిమినల్స్ | 37. అపూర్వ |
| 14. అక్షరయజ్ఞం | 38. సాహసమే ఆమె ఊపిరి |
| 15. వ్యూహం | 39. సెప్టెంబర్ 17, 1985 |
| 16. మోడల్ | 40. చిక్కలేదు చిన్నదాని ఆచూకి |
| 17. మనోయజ్ఞం | 41. పరిచయం |
| 18. ఏ దేశమేగినా... | 42. మూడోమనిషి |
| 19. నువ్వక్కడ... నేనిక్కడ... | 43. ప్రేమకు పెట్టుబడి కావాలి |
| 20. నన్ను ప్రేమించిన అపరచితుడు | 44. ముగ్ధ |
| 21. పెళ్ళిళ్ళు స్వర్గంలో జరుగుతాయి | 45. సంకల్పం |
| 22. మేమూ ప్రేమించుకున్నాం | 46. జనవరి 5 |
| 23. మాయావి | 47. సూపర్‌స్టార్ |
| 24. ఫాలాక్షుడు | 48. అనితరసాధ్యుడు |

49. రివెంజ్
50. స్టార్‌వార్స్
51. లవర్
52. మేడ్ ఫర్ ఈచ్ అదర్
53. ఎర్ర సముద్రం
54. త్రినేత్రుడు
55. అశ్వభారతం
56. డియర్
57. సాహసి
58. విజేత
59. నేడే విడుదల
60. ఆక్రోశం
61. ఆరో రుద్రుడు
62. ఐశ్వర్యరాయ్ వర్సెస్ ఆకలి
63. మానవయజ్ఞం
64. స్త్రీ విజయం వెనుక పురుషుడు
65. అనూహ్యం
66. విజయం
67. ఆమె.. అతడు..ఆమె..
68. పెళ్ళికొడుకు లేచిపోయాడు...
69. రివర్స్‌గేర్
70. మోహిత
71. జీవాత్మ
72. కిడ్నాప్
73. యోధుడు
74. గోడ చాటు ముద్దు
75. ఈరోజు గడిస్తే చాలు
76. ఏకవ్యక్తి సైన్యం
77. పేపర్ కటింగ్
78. మొగలి బాకు
79. నిశీధి నియంత
80. వసంతం
81. ప్రేమ
82. త్రివేణి
83. బ్లాక్ అండ్ వైట్
84. ఛాలెంజ్
85. అజేయుడు
86. ది బెట్
87. సృష్టి
88. సంభవం
89. ప్రేమ యాత్ర
90. క్రాస్‌రోడ్స్
91. నైమిష
92. దేవుడు వర్సెస్ మానవుడు
93. ఆత్మాగమనం
94. అంతర్యుద్ధం
95. పెళ్ళిచూపులు

# దేవుడు వర్సెస్ మానవుడు

మనిషిని దేవుడు సృష్టించాడని విశ్వసించక పోవడాని కేముంది? కేవలం తర్కం తప్ప... మనిషిని మనిషే ప్రకృతికి విరుద్ధంగా సృష్టించడం చూసి చేయగలిగిందేం వుంది? విస్తుపోవడం తప్ప. కానీ... మానవుని విజ్ఞానం వికృతమయిన ప్రయోగాలకి దారితీసి, రేపటి మానవుడు నేడే ఆవిర్భవించి, ప్రపంచాన్ని గడగడలాడించడానికి సమాయత్త మౌతుంటే జాగ్రత్త పడటానికేం వుంది? వణికిపోవడం తప్ప.

* * * * *

స్కాట్‌లాండ్....

ప్రతిష్టాత్మక రోస్‌లిన్ ఇన్‌స్టిట్యూట్... మొదటిసారిగా క్లోనింగ్ ప్రక్రియ ద్వారా 'డాలీ' సృష్టించబడింది ఇక్కడే! జెనెటిక్స్ చదివిన వారి కలల సామ్రాజ్యం

ఈ కార్యాలయమే! ఇక్కడ గనుక ఒక్కసారి అడుగు పెట్టినట్లయితే చాలు తమ చదువుకి సార్థకత ఏర్పడుతుందని భావించే వారి భూతల స్వర్గమిదే!

మానవజాతి శారీరక మానసిక పరిస్థితులలో విప్లవాత్మకమైన మార్పుల కోసం కృషి చేస్తున్న ఆ పరిశోధనాలయం ప్రపంచం ఊహించలేని ఎన్నో ప్రయోగాలను తనలో ఇముడ్చుకుని నిశ్శబ్దంగా పని చేసుకుపోతోంది.

ఒక మనిషి నూరేళ్ళు బతికితే నేడు ఎంతో వింతగా వుంటోంది. మానవుని సగటు ఆయుర్దాయం అరవై, డెబ్భయ్ ఏళ్ళకి మించని ఈ రోజుల్లో ప్రతి మనిషీ రెండు, మూడువేల ఏళ్ళు బతకగలడనీ అదీ సమీప భవిష్యత్తులోనే అని తెలిస్తే!!!

ఒక్కసారిగా మనిషి జీవన విధానం మారిపోతుంది. వెనక్కి తిరిగి చూస్తే ఏముంది? బాల్యం పదేళ్ళూ, పదినిమిషాల్లా కరిగిపోయింది అని నిట్టూర్చనక్కర్లేదు... మనకిష్టమైనన్నాళ్ళూ హాయిగా, స్వేచ్ఛగా కల్లా కపటం లేకుండా బాల్యంలో జీవించవచ్చు. యవ్వన మాధుర్యం తనివితీరా అనుభవించక ముందే, నలభయ్యవపడి, తెల్లవెంట్రుకలవడి వచ్చాయని చింతించ నక్కరలేదు. వెయ్యేళ్ళకి పైన ఉరకలేసే ఉత్సాహంతో నవనవోన్మేష చైతన్యంతో జీవితాన్ని అనుభూతిమయం చేసుకోవచ్చు.

'అరవై ఏళ్ళు దాటగానే ఇంకెన్నాళ్ళు బతుకుతామనులే' అనే నిర్లిప్తతతో, మొహంలో అస్పష్టంగా కనిపించే ప్రేతకళని చూసి కుంగిపోనక్కరలేదు. ఇన్నాళ్ళుగా మనం సంపాదించిన జ్ఞానం, అనుభవం, పెద్దరికం నలుగురికీ పంచుతూ వందల సంవత్సరాలు తృప్తిగా బతకొచ్చు.

ఈ మార్పులన్నీ రావాలి. మనిషి ఆయుర్దాయం పెరగాలి. ప్రకృతి సహజత్వాన్ని సవాల్ చేసే స్థితికి మానవుని మేధస్సు పెరిగిపోయింది. ఫలితంగా జెనెటిక్స్, బయోకెమిస్ట్రీ, బయెటెక్నాలజీ, మైక్రోబయాలజీ వంటి రంగాల్లో పరిశోధనలు వూపందుకున్నాయి. మనిషి ఆయుష్షు పెరగాలన్న ప్రాథమిక ఆలోచనలతో ప్రారంభమైన ప్రయోగాలు ఎన్నో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. అమెరికా, ఫ్రాన్స్, ఇండియాలాంటి దేశాలు బిలియన్ డాలర్ల వ్యయంతో ఎన్నో ప్రాజెక్టులను చేపడుతున్నాయి. హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టు అందులో ఒకటి. అలాగే మానవ క్లోనింగ్ ప్రధానాశయంగా ఏర్పడ్డ సంస్థ. 'రోస్‌లిన్ ఇన్‌స్టిట్యూట్.'

ఆ రోజు ఆ పరిశోధనాసంస్థ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో ఒక నిర్ణయం కాజువల్‌గా జరిగిపోయింది. ఆ నిర్ణయం భవిష్యత్తులో ప్రపంచాన్నీ, మరీ ముఖ్యంగా భారతదేశాన్ని కుదిపి వేయగల శక్తివంతమైనదన్న విషయాన్ని ఈ లోకంలో ఎవరూ వూహించలేదు.

*   *   *   *   *

కోనసీమలో ఓ పల్లె. ప్రకృతిమాత ఎంతో శ్రమించి రూపుదిద్దిన బిడ్డలా సుందరంగా వుంటుంది. ఎక్కడికి వెళ్ళినా రోడ్డుకిరువైపులా కొబ్బరిచెట్లు, తలలూపుతూ స్వాగతం చెబుతాయి. కొబ్బరాకుల గలగలలు మేళతాళలను గుర్తుతెస్తాయి.

పచ్చని వరిపైరు, నిలువెత్తు పెరిగిన చెరుకు తోట... గెలల భారంతో వంగిన అరటిచెట్లు, ఒక మొక్క పీకితే చాలు గుత్తులు గుత్తులుగా కాయలతో నిండిన వేరుశెనగ మొక్కలు... అంతటా సౌందర్యమే! సంపదే! సౌందర్యంలోనూ సంపదే!

ప్రతి ఇల్లూ పాడిపంటలతో ఎన్నటికి తరగని పుష్కలమైన ధన ధాన్యాలతో నిండి వుంటుంది. ఒక్కో ఇల్లూ పావు ఎకరానికి తక్కువ కాని స్థలంలో కట్టబడి వుంటాయి. మిద్దె ఇళ్ళు, మండువాలోగిలి ఇళ్ళు, సాదా పెంకుటిళ్ళు... అన్నీ చెయ్యి తిరిగిన చిత్రకారుని బొమ్మల్లా ఏ లోపమూ లేకుండా వుంటాయి.

ఇంటిముందు రంగవల్లులు ఎంత అందంగా వుంటాయో, ఇంట్లోని ఆడపిల్లలూ అంతే అందంగా వుంటారు. కృష్ణానదిని జడగా, గోదావరి పాయను నడుంవంపుగా చేసుకుని హొయలు పోతుంటారు. ఊళ్ళోని అమ్మాయిలంతా ఏ పెళ్ళిలోనో, ఏ తిరునాళ్ళలోనో కలిసి కిలకిలా నవ్వులు రువ్వుతూ సందడి మొదలుపెట్టారంటే కుర్రకారు గుండెల్లో కొత్త గుబులు రేగుతుంది.

ఈ సందడితోనే కుర్రాళ్ళు సతమతమవుతుంటే కొత్తగా ఇంకో కెరటం లాంటి వార్త ఉవ్వెత్తున లేచింది. 'అనంతరామయ్యగారి మనవరాలు' వూళ్ళోకి వచ్చిందని, ఇంకో పదిరోజులు ఇక్కడే వుంటుందని చాలాసేపు ఆ అమ్మాయి గురించే గుసగుసలు పోయారు.

అబ్బో.... అలాంటి ఇలాంటి అందమా!! ఆమె ఒళ్ళు లేత కొబ్బరిలా మిసమిసలాడుతోందని కొందరంటే, కాదు... కాదు... లేత తాటిముంజెలా

వుందన్నారు మరికొందరు. ఆమె కళ్ళు కలువరేకులని, ముక్కు సంపెంగనీ, నోరు దొండపండని, పలువరుస దానిమ్మ గింజలనీ, మెడ శంఖం అనీ, టోటల్‌గా మనిషి పూర్వకాలపు కావ్యాలలోని నాయికగా వుందని తేల్చేస్తారు... నిజమే!

శివాని అందంగా వుంటుంది. ఆ అందంకన్నా ఆమె వ్యక్తిత్వం మరింత గొప్పగా వుంటుంది. తాతలు, తండ్రీ కోటీశ్వరులే! ఆమె ఖర్చుల కోసం డబ్బు వేలల్లో ఇస్తారు.

ఆ డబ్బును కష్టాలలో వున్నవాళ్ళకి దానం చేసేస్తుంది. తను మాత్రం సాదా చీరలు, ఖరీదు తక్కువలో సౌకర్యంగా డీసెంట్‌గా వుండే చుడీదార్లు కొనుక్కుంటుంది. చెవులకి సింపుల్‌గా చిన్ని దుద్దులు, మెళ్ళో సన్నపాటి చెయిన్, చేతికి ఒక గాజు, మరో చేతికి వాచీ... ఇదీ ఆమె అలంకరణ.

ఆమెలోని సంతృప్తికి నిదర్శనంగా కళ్ళు మెరుస్తూ వుంటాయి. అయాయకత్వానికి నిదర్శనంగా చూపులు సున్నితంగా వుంటాయి. పసితనానికి గుర్తుగా బుగ్గలు పాలుగారుతూ వుంటాయి. చూడగానే ముద్దుగా, బొద్దుగా బాపు బొమ్మలా, బంతి పువ్వులా వుంటుంది.

ఆమె వుండేది హైదరాబాద్‌లో... జెనెటిక్స్ సబ్జెక్ట్ మీద ఇంట్రస్ట్‌తో డిగ్రీ పూర్తి చేసింది. నాన్ లోకల్ లిస్ట్‌లో ఆ సెట్‌లో ర్యాంక్ తెచ్చుకుంది. ఇంకో పది రోజుల్లో ఆంధ్రా యూనివర్శిటీలో చేరాలి. దాదాపు అయిదేళ్ళ తర్వాత తాతగారిని చూడాలని వచ్చింది.

అనంతరామయ్యగారిది పెద్ద ఫ్యామిలీ... ముగ్గురన్నదమ్ములు... పిల్లలకి పెళ్ళిళ్ళయ్యాక, ఇల్లు సరిపోక వేర్లు పడ్డారు. అనంతరామయ్యకు ఇద్దరు కొడుకులు. ఇద్దరు కూతుళ్ళు. చిన్న కూతురికి ఉన్న వూళ్ళోనే సంబంధం చేశారు. వీరింటి సందు చివరే వాళ్ళ ఇల్లు. పెద్దకూతురే శివాని తల్లి. కొడుకులిద్దరూ ఊళ్ళోనే వ్యవసాయం చేసుకుంటూ భూముల మీదనే ఆస్తిని రెట్టింపు చేస్తున్నారు. ఇద్దరికీ ఇద్దరేసి సంతానం. ఒక ఆడపిల్ల, ఒక మగపిల్లాడు.

పెద్దకొడుకు రఘురాం కూతురు సునీల, శివాని తోటిదే. కొడుకు చైతన్య వీళ్ళకన్నా పెద్దవాడు. ఊళ్ళోనే గత ఏడాది కెమికల్ ఫ్యాక్టరీ ఓపెన్ చేశాడు. దాని మూలంగా ఊళ్ళో సుమారు యాభై, అరవైమందికి ఉద్యోగాలు దొరికాయని అందరూ చైతన్యని దేవుడిలా కొలుస్తారు. చిన్న వయసులోనే పెద్ద ఎత్తుకి ఎదుగుతున్న మనిషి చైతన్య.

ఇక చిన్న కొడుకు అనుదీప్ డిగ్రీ రెండో సంవత్సరంలోకి వచ్చాడు. కూతురు దీప్తి ఇంటర్ సెకండియర్. ఈ పిల్లల సరదాలతో అనంతరామయ్యకి అతని భార్య సరస్వతికి కడుపు నిండిపోతుంటుంది.

కాకపోతే పెద్దకూతురు... దూరంగా హైదరాబాద్‌లో వుంటుందనే బెంగ. ఇద్దరూ డాక్టర్లు. క్షణం తీరిక వుండదు. ఎప్పుడన్నా వచ్చినా ఓ పూట వుండటమూ గగనమే! వారికి శివాని ఒక్కతే కూతురు.

కారు ఊళ్ళోకి అడుగుపెడుతుండగానే కళ్ళు విప్పార్చి ఆ పల్లెటూరి వాతావరణాన్ని మైమర్చి చూస్తుండిపోయింది. అయిదేళ్ళ కిందట... హడావిడిగా ఓరోజు రాత్రిపూట వచ్చి... తెల్లవారుజామునే బయలుదేరి పోయారు. ఆ రోజు ఇంట్లో సునీల ఒక్కతె వుంది. ఆమెతోనే ఆ కాసేపు మాట్లాడింది. అప్పుడప్పుడూ ఇద్దరూ ఉత్తరాలు రాసుకుని ఫోన్లలో మాట్లాడుకునేవారు.

డబ్బు సంపాదనలో స్టేటస్ పెంచుకోవడంతో మునిగిపోయిన కూతురూ, అల్లుడూ అయినవారి ఆప్యాయతల్ని, అనుబంధాల్నీ మర్చి పోతున్నారని అనంతరామయ్య అప్పుడప్పుడూ ఫోన్‌లో శివాని దగ్గర వాపోతుండేవారు. విషాదంగా వినడం తప్ప సమాధానం చెప్పడానికి ఆమె మాత్రం ఏం ప్రేమని, అభిమానాన్ని పొందిందనీ!!

సెలవుల్లో శివానీకి పంపించమన్నా ఏవో కోచింగులనీ అవీ ఇవీ చెప్పి పంపించేవారు కాదు. ఆమెకి మెడిసిన్‌లో ర్యాంకు రాకపోవటం చాలా గొడవలకి దారి తీసింది. ఆ సమయంలో మాత్రం ఏం ప్రేమని పొందిందనీ!!

ఇక అప్పటి నుంచి కూతురి చదువుమీద ఆశ వదిలేసుకున్నాడు. ఒకటి రెండేళ్ళాగి ఏ మినిష్టర్ కొడుకుకో, బిజినెస్ టైకూన్ సుపుత్రుడికో కట్టబెట్టాలని మరింత డబ్బు సంపాదించడంలో మునిగిపోయారు.

తాతయ్యకి దగ్గరగా వుండొచ్చన్న ఉద్దేశంతోనే ఆమె ఆంధ్రా యూనివర్శిటీలో జాయినయింది. ఆ శుభవార్త తన నోటితోనే చెప్పాలని లగేజీ సర్దుకుని తల్లికీ తండ్రికీ మాత్రం చెప్పి బయల్దేరింది. కూతురుకి తోడుగా తన సెక్రటరీని పంపించాడు తండ్రి.

ఇంటిముందు టాక్సీ ఆగగానే రంగవల్లికలు తీర్చిదిద్దుతున్న దీప్తి– నోరావలించి చూసి... పరికిణి కాళ్ళకి అడ్డుపడుతున్నా లెక్క చేయకుండా ముగ్గుగిన్నె తన్నేసి మరీ లోపలకు పరుగు తీసింది. అందరికీ వార్త

జేరేసేందుకు... సందు చివర ఇంట్లోంచి కృష్ణవేణి పిన్ని తొంగిచూస్తుంటే ఆనందంగా చెయ్యూపింది శివాని.

ముఖం వికసించగా స్నానంచేసి వస్తానన్నట్లు సైగ చేసింది కృష్ణవేణి. డ్రైవర్ లగేజీ దించుతుండగా పాలేర్లు వచ్చి లోపలకు మోసుకు పోయారు.

ఇంటిల్లిపాదీ వరండాలోకి వచ్చేసి శివానీని అద్భుతంగా చూడసాగారు. ముందుగా తేరుకున్నది సరస్వతి.

"ఇంటికి మహాలక్ష్మి వచ్చినట్లుంది. రామ్మా...!" అంటూ ఆప్యాయంగా చేతులు చాపింది.

పెదాలమీద నవ్వు చిందులేస్తుండగా మెరుస్తున్న మొహంతో అమ్మమ్మ దగ్గరకి చేరింది. అందరూ కుశల ప్రశ్నలు వేశారు. ఊహించని విధంగా మనవరాలు రావడం అనంతరామయ్యకు చెప్పలేని సంతోషాన్ని కలిగించింది. మొదటినుంచీ పిల్ల అందరికన్నా పెద్దకూతురంటే అతనికి మమకారం ఎక్కువ. అచ్చుగుద్దినట్లు ఆ పోలికలతో వుండే శివానీ అన్నా వల్ల మాలిన మమకారం.

స్నానాలు, టిఫెన్లూ అయ్యాక అందరూ మండువాలో సమావేశ మయ్యారు. కూతురూ, అల్లుడి విశేషాలు అడిగి తెలుసుకుంది సరస్వతి.

"అత్తయ్య, మావయ్య కూడా వచ్చుంటే బావుండేది..." సునీల అంది.

"సందేస్ కూడా ఖాళీ వుండటం లేదు. అందుకే రాలేకపోయారు" తల దించుకుని అంది శివాని.

అందరూ సానుభూతిగా చూశారు.

"మేడలో వున్న చిలకమ్మ... మేడ దిగి వస్తేనే ముద్దు" అనుదీప్ పాటని మార్చి ముద్దు చేశాడు.

అందరూ ముసిముసిగా నవ్వారు. అందరూ కొత్త కావడంతో మొహమాట పడింది శివాని.

అనుదీప్ వచ్చి శివాని పక్కన కూర్చున్నాడు.

"తాతయ్యా! నాకంటే వయస్సులో ఎంత పెద్దది...?"

"ఎందుకురా?! అడిగాడాయన.

"ముందు చెప్పు తాతయ్యా!"

"ఏడాదిన్నర" చెప్పాడాయన.

"పర్లేదు... నేను ఎడ్జస్టయిపోతాను... టెండూల్కర్‌లాగా..." కొంటెగా అన్నాడు. అందరూ ఘొల్లుమన్నారు.

సిగ్గుపడిపోతూనే అనుదీప్ తలమీద మొట్టికాయ వేసింది. దూరంగా కృష్ణవేణి రావడం కనిపించింది.

ఆమె చేతిలో ఏదో బాక్స్ చూసి-

"ఏంటో ఘుమఘుమలు వస్తున్నాయి..." ముక్కు ఎగబీలుస్తూ అన్నాడు అనుదీప్.

"నీకోసం కాదులేరా! నా కూతురికోసం... పెసరట్టు ఉప్మా" అంటూ శివాని దగ్గరికి వెళ్ళి ప్రేమగా తలనిమిరి పలకరించింది. తను తెచ్చినది కొసరి కొసరి తినిపిస్తుంటే కళ్ళు చెమర్చాయి శివానీకి. ఆకలిగా లేకపోయినా ఆమె ప్రేమతో తెచ్చినది కాదనలేక తింది.

"చైతూ ఏడి?" అందర్నీ చూస్తూ అడిగింది కృష్ణవేణి.

"ఆయనగారు ఫుల్ బిజీ... ఎప్పుడూ ఆ ఫ్యాక్టరీలోనే నివాసం. తిండి తిప్పలు పట్టించుకోడు."

సునీల కోపంగా అంది.

"వాడేదో కష్టపడుతుంటే నీకేం బాధ?" కసిరిందామె.

"సెలువుల్లో సినిమాలకీ, షికార్లకీ అన్నయ్య తిప్పడం లేదని అక్కకి బాధ" దీప్తి చెప్పింది.

"అక్కడికి నీకు బాధలేనట్లు" దెప్పింది.

"సరే! సరే! దెబ్బలాడుకోకండి... శివానీ వచ్చిందికదా! ఈ చుట్టు పక్కల విశేషాలన్నీ చూపిద్దాం" అనంతరామయ్య అనునయింపుగా అన్నాడు.

"అంతేలెండి ముందొచ్చిన చెవులకన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడి అని" అలిగాడు అనుదీప్.

కోపం రాలేదు శివానీకి. అంత మంచి తెలుగు సామెత వినగానే మొహం వికసించింది.

"వెనకొచ్చింది కాదురా శివాని... చైతూ తర్వాత మీ అందరికన్నా ముందు పుట్టింది తనే కదా! అయినా మనం ఎన్నాళ్ళు బాగా చూసినా, ఇంతకు ముందు తను పొందలేనిదాన్ని ఇవ్వగలం...? ఇకిపుడు ఎంత చూసినా తక్కువే, నా మనవలు, మనవరాళ్ళూ అందరూ నా చేతులమీద మంచీ చెడ్డా జరిపించు కున్నారు. ఈ చిట్టితల్లి ఒక్కతే ఒంటరిగా పెరిగింది" ఆర్ద్రంగా అన్నాడు అనంత రామయ్య.

"సారీ! తాతయ్యా! నేను సరదాగా ఏడిపించడానికి అన్నాను..." నొచ్చుకుంటూ అన్నాడు అనుదీప్.

నాకు తెలుసునన్నట్లు భుజం తట్టారాయన.

ఈ అనుబంధాలూ, ఆప్యాయతలూ, ఆత్మీయతలూ అంతా కొత్తగా మధురంగా వున్నాయి శివానీకి.

ఇంట్లో అందరికీ ఒకరిమీద ఒకరికి ఎంత ప్రేమ...!!! తాతయ్యని అందరూ ఎంతో గౌరవంగా, అభిమానంగా చూస్తున్నారు...! అలాగే అత్తయ్యలనీ, పిల్లలనీ తాతయ్య అంత ప్రేమగానూ చూస్తున్నారు. ఎవరికీ అసంతృప్తి అన్నదే లేనట్లుంది. అందరి మొహాల్లోనూ ఒకరకమైన సంతృప్తి, ఆనందం కన్పిస్తున్నాయి.

జీవంతో నిండిన ఆ పరిసరాలు చూడగానే శివానీకి ప్రాణం లేని వచ్చినట్లయింది. ఇలాంటి సంతోషం కోసమేగా, తాను ఇంతకాలం ఎదురు చూసింది. తనకిష్టమైన లక్ష్యం కోసం కృషి చేసిన మనశ్శరీరాలు అలిసినపుడు, ఇలాంటి మనుషుల మధ్య సేదతీరటం ఎంత బావుంటుంది. ఆ సమయంలో ఎనౌన్స్ చేసింది శివాని తనకి ఆంధ్రా యూనివర్శిటీలో పి.జి. సీటు వచ్చిందని... ఈసారి నుంచీ సెలవల్లో ఇక్కడికే వస్తుంటానని.

నమ్మలేని నిజం విన్నట్లు కాసేపు నిశ్శబ్దం...

తర్వాత అందరూ ఒకేసారి గలగలా కలగాపులగంగా మాట్లాడేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

"ఇంకేం చైతూకి ముడేస్తేసరి. అమ్మాయి కళ్ళ ముందే వుంటుంది" చిన్నకోడలు, తోడికోడలు చెవిలో అంది.

"మన ఆడపడుచు పడనిస్తుందా...? అయినా పిల్లల అభిప్రాయాలు ఎలా వున్నాయో తెలుసుకోకుండా ముందే మనం బయటపడటం దేనికీ?" పెద్దకోడలు అంది.

అది నిజమేనన్నట్లు మౌనం వహించింది చిన్నావిడ.

"శివానీ! కాసేపు నడుంవాల్చు... మధ్నాహ్నం భోజనాలయ్యాక డ్రైవర్‌ని రమ్మంటాను. చుట్టుపక్కల తిరిగేసివద్దురుగాని..." అనంతరామయ్య అన్నాడు.

చైతన్య గది ఖాళీగా వుందనీ, అందులో ఏ.సి. వుందనీ అక్కడికి లాక్కుపోయింది సునీల.

గదిలోకి అడుగుపెట్టగానే ఎదురుగా లామినేట్ చేయబడిన చైతన్య ఫోటో కన్పించింది. చిరునవ్వుతో ఎదుటివారి కళ్ళని హిప్నటైజ్ చేస్తున్నట్లుగా వుంది ఫోటో. చూపులతో పూలబాణం విసిరినట్లనిపించింది. 'బావ' అనగానే తెలుగు ఆడపడుచుల గుండెలలో ఎన్ని మధురోహాలు కలుగుతామో అన్నీ ఒకే క్షణం ఆమెమీద దాడిచేశాయి. చదివింది జన్యుశాస్త్రం, మేనరికాలవల్ల ముప్పేంటో తెలుసు. మనసుని కంట్రోల్ చేసుకుంది.

"మీ అన్నయ్య చాలా బావున్నారు."

"మీ అన్నయ్య ఏంటి? బావ... అను... నానమ్మకి వరసలతో కాకుండా పేర్లు పెట్టి పిలిస్తే మహాకోపం" అంది సునీల.

అలాగే! తలాడించింది శివాని. మధ్యాహ్నం భోజనాలై ఓ గంట రెస్ట్ తీసుకున్నాక– జీపులో పిల్లలంతా బయలుదేరారు. కెప్టెన్సీ బాధ్యత అనుదీప్ భుజాలమీద వేశారు అనంతరామయ్య. రంగంలోకి దూకాడు అనుదీప్.

"ముందుగా మన అరటితోటకు వెళదాం. మామిడితోట కూడా అక్కడే! తోటలన్నీ తిలకించి ప్రకృతిలో ప్రకృతిలా... చెట్లలో చెట్టులా, ఆకుల్లో ఆకులా..." కవిత్వం వెల్లువలా పెల్లుబికి వచ్చేస్తోంది అనుదీప్‌కి.

"... పిందెల్లో పిందెలా... చాలురా బాబూ నీ కవిత్వం... పద ముందు..." అంటూ తోసింది సునీల.

"ఎంత సంవత్సరం పెద్దయితే మాత్రం, ఇలా అవమానిస్తే ఎలా? నాకీ కెప్టెన్సీ వద్దే వద్దు. నేను రానే రాను." అనుదీప్ వరండాలో కూలబడ్డాడు.

అసలే శివానీకి తెలుగు భాషంటే మమకారం ఎక్కువ. అనుదీప్ చక్కని తెలుగుని వైనవైనాలుగా మాట్లాడుతుంటే ఆమెలో ఉత్సాహం పొంగులు వారుతోంది.

"ఏం ఫర్లేదు దీపూ! నీ వెనక నేనున్నాను. దూకు కదనరంగంలోకి..." ఉత్సాహపరిచింది శివాని.

కళ్ళు విప్పార్చి ఆమెవంక చూసి... "అబ్బ! ఇన్నాళ్ళకి నా భాషకి మంచితోడు దొరికింది పద శివానీ! మనిద్దరం ఒక జట్టు..." ఉత్సాహంగా పక్కకొచ్చి నిలబడ్డాడు.

"ఇక అయిపోయాం అందరం." తమాషాగా పెదవి విరుస్తూ విచారంగా అంది సునీల.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/DevuduVsManavudu**

* * *